పత్రికా ప్రకటన - 2

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 14.07.2014

తెలంగాణలో పరిశ్రమలు స్థాపించేందుకు ప్రముఖ సంస్థలు ముందుకొచ్చాయి. తెలంగాణ రాష్ట్రానికి అనుగుణమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించుకుంటున్నామని ఆ తరువాత పరిశ్రమల స్థాపనకు సంబంధించి తుదినిర్ణయం తీసుకొంటామని, ఒప్పందాలు చేసుకుంటామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు.

సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్‌తో హిందుజా సంస్థ చైర్మన్ అశోక్ హిందుజా, మైక్రో సాఫ్ట్ ఇండియా చైర్మన్ భాస్కర్ ప్రామాణి, ఐటిసి ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రదీప్ దొబాలే, డివిజనల్ చీఫ్ ఎక్జిక్యూటివ్ సంజయ్ కె.సింగ్ తదితరులు వేరువేరుగా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. వ్యవసాయాధార పరిశ్రమలు, ఆహార పదార్థాల తయారీ యూనిట్లు స్థాపించేందుకు, తెలంగాణలో దాదాపు లక్ష ఎకరాలలో సర్వీ చెట్లు పెంచేందుకు ఐటిసి తన సంసిద్ధతను వ్యక్తం చేసింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడితో కాగితపు పరిశ్రమ ప్రారంభించాలనుకుంటున్నట్లు కూడా కంపెనీ ప్రతినిధులు చెప్పారు. వారి నిర్ణయం పట్ల కేసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని సమకూర్చేందుకు కూడా సంసిద్ధతను వ్యక్తం చేశారు. తెలంగాణలో మైక్రో సాఫ్ట్ కార్యక్రమాలను మరింత విస్తరించాలనుకుంటున్నట్లు మైక్రో సాఫ్ట్ ఇండియా చైర్మన్ భాస్కర్‌ప్రామాణి ప్రకటించారు. ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావుతో కలిసి ఆయన కేసిఆర్ తో మైక్రోసాఫ్ట్ కార్యక్రమాలు, దేశంలో అమలవుతున్న పన్నుల విధానంపై చర్చించారు. ఒప్పందం ప్రకారం తమకు రావలసిన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజాను కోరారు. త్వరలోనే తెలంగాణ పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తామని ఆ తరువాత మరోసారి సమావేశమయి కలిసి చేసే పనులపై చర్చిద్దామని కేసిఆర్ పారిశ్రామిక వేత్తలకు చెప్పారు.

------------------------------------------------------------

**సిపిఆర్ఒ టు సిఎం**